క్లుప్తంగా

డీకే అరుణకు సన్మానం



ఊట్కూరు: మహబూబ్‌నగర్ పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపొందిన డీకే. అరుణకు బుధవారం రాత్రి హైదరాబాద్‌లో దళిత మోర్చా అధికారి ప్రతినిధి ఎం విజయ్‌కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి కొండన్ గోపాల్ శాలువాతో ఆమెను సన్మానించారు. మక్తల్ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలని ఆమెను కోరారు.

నర్వ: పార్లమెంట్ ఎన్నికల్లో పాలమూరు ఎంపీగా విజయం సాధించిన డీకే. అరుణను బీజేపీ రాష్ట్రకార్యవర్గ సభ్యుడు బంగ్లా లక్ష్మీకాంత్‌రెడ్డి గురువారం కలిశారు. ఈ సందర్భంగా ఎంపీగా విజయం సాధించడంపై పుష్ప గుచ్చం అందించి శాలువాతో సన్మానించారు.

ఆలయంలో ప్రత్యేక పూజలు

మరికల్: పాలమూరు ఎంపీ అభ్యర్థి డీకే.అరుణ గెలుపొందడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ మండలంలోని అపంపల్లి గ్రామస్తులు కురుమూర్తి స్వామివారి ఆలయంలో తమ మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు తిరుపతిరెడ్డి, మండల అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

మక్తల్: ఎంపీ అభ్యర్థి డీకే.అరుణ గెలుపొందడంపై మండలంలోని మత్స్యకార సంఘం అధ్యక్షుడు వెంకటేష్‌తోపాటు మరికొందరు గురువారం ఎడమటి ఆంజనేయస్వామి ఆలయంలో 101కొబ్బరికాయలు కొట్టి స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు. వెంకటేష్, వాకిటి శ్రీనివాసులు, బ్రహ్మానందరెడ్డి, సందప్ప, నర్సింహులు, కొండయ్య పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాల్లో తనిఖీ



ఊట్కూరు: మండలంలోని విత్తన, ఎరువుల దుఖాణాలను జిల్లా వ్యవసాయ అధికారి జాన్‌సుధాకర్ గురువారం తనిఖీలు చేపట్టారు. ఫర్టిలైజర్ షాపులో రికార్డులు, స్టాక్‌ను పరిశీలించారు. ఈ మేరకు.. ఆయన మాట్లాడుతూ.. పత్తి విత్తనాలు కొరత లేకుండా తగినన్ని రైతులకు అందుబాటులో ఉంచాలని దుఖాణం యాజమానులను ఆదేశించారు. రోజువారిగా రికార్డులను రాయాలని కొనుగోలు చేసిన రైతులకు రసీదులు అందించాలని వారు సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారి గణేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పలకల పంపిణీ



మరికల్: కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సూర్యచంద్ర ఫౌండేషన్ అధినేత సూర్య మోహనరెడ్డి జన్మదినం సందర్భంగా మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రంలో విద్యార్థులకు పలకలు, పెన్నులు, స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. అలాగే ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్‌నాయకులు రామకృష్ణ, రాఘవేంద్ర, శ్రీనివాసులు, రవికుమార్, వెంకటేష్, హనీఫ్ సద్దాం, గౌస్ పాల్గొన్నారు.

నాణ్యమైన విత్తనాలు అందించాలి

దామరగిద్ద: రైతులకు నాణ్యమైన విత్తనాలు ఎరువులు అందించాలని తహసీల్దార్ జయరాములు అన్నారు. గురువారం తహసీల్దార్ కార్యాలయంలో ఏఓ ప్రదీప్ కుమార్, పోలీస్ అధికారుల సమక్షంలో విత్తన డీలర్‌లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ.. ప్రభుత్వం రైతు సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సాధించిందన్నారు. విత్తన ఎరువుల డీలర్లు రైతులకు అవసరమైన ఎరువులు విత్తనాలు అందుబాటులో ఉంచుకోవాలని, నాణ్యమైన ఎరువులు, విత్తనాలు విక్రయించాలన్నారు. విత్తనాలు విక్రయించే సమయంలో రైతు, డీలర్ సంతకంతో కూడిన బిల్లును తప్పనిసరిగా రైతులకు అందించాలన్నారు. నకిలీ విత్తనాలు విక్రయిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి విత్తన విక్రయ కేంద్రాలను తనిఖీ చేస్తామన్నారు. విజిలెన్స్ బృందాలు తనిఖీలు చేస్తాయన్నారు. ప్రతి డీలర్ అప్రమత్తంగా ఉండి విత్తన విక్రయ రికార్డులను నమోదు చేయాలన్నారు. ఏఓ ప్రదీప్‌కుమార్, ఏఈఓ అనిల్, అజయ్‌కుమార్, ఏపీఎం నర్సింహులు పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలు విక్రయిస్తే చర్యలు

ఆత్మకూర్: రైతులకు నకిలీ విత్తనాలు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని మండల వ్యవసాయ అధికారి వినయ్‌కుమార్, ఆర్ఐ జయమ్మ, హెడ్‌కానిస్టేబుల్ ఆంజనేయులు అన్నారు. గురువారం ఆత్మకూర్‌లోని ఎరువుల దుకాణాల్లో టాస్క్‌ఫోర్స్ టీం అధికారులు ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈసందర్భంగా రికార్డులను పరిశీలించారు. లావాదేవీల వివరాలు నమోదు చేసుకున్నారు. రైతులు నకిలీ విత్తనాలు కొనుగోలు చేసి మోస పోకూడదని అధిక దిగుబడులు సాధించేందుకు వ్యవసాయాధికారులు నిత్యం అందుబాటులో ఉంటారని తెలిపారు.



ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన విద్య



మక్తల్‌లో బడిబాట ర్యాలీ ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి తదితరులు

మక్తల్: ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధికి ఎంతో కృషిచేస్తూ మధ్యాహ్న భోజనం, ఉచిత పాఠ్యపుస్తకాలు అందిస్తుందని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. గురువారం మండల పరిధిలోని తహసీల్దార్ కార్యాలయంలో బడిబాట కార్యక్రమం ప్రారంభించారు. ప్రభుత్వ బడి అమ్మ ఒడి లాంటిదని, పిల్లలకు ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫారాలు, ఉచిత భోజన సౌకర్యం, సరియైన విద్యాబోధన ఉంటుందని, ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించాలని తల్లిదండ్రులు, గ్రామస్తులను కోరారు. అంతకుముందు మండలంలోని విద్యార్థులు, ఉపాధ్యాయులలతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ వెంకటయ్య, జీహెచ్ఎం అనిల్‌గౌడ్, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, దత్తురావు, వెంకట్‌రాములు, బాలప్ప, అరుణ, నాగర్జున, రవికుమార్, పరంజ్యోతి రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

మద్దూరు: 5ఏళ్ల నుంచి 14ఏళ్ల లోపు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని పెదిరిపాడ్ జీహెచ్ఎం బాలకిష్టప్ప సూచించారు. గురువారం మండలంలోని పెదిరిపాడ్‌లో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాలలో భాగంగా మౌళిక వసతుల కల్పన, బోధన తదితర అంశాలను వారికి వివరించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ వెంకట్‌రెడ్డి, ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్లు లలిత, మల్లమ్మ, జీపీ కార్యదర్శి బాలప్ప, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



మద్దూర్‌లో మాట్లాడుతున్న జీహెచ్ఎం బాలకిష్టప్ప

బడిఈడు పిల్లలను బడిలో చేర్పించాలి..

కోస్గి: ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్యా అందుతుందని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని హెచ్ఎం భానుప్రకాష్ సూచించారు. ఈ మేరకు గురువారం మండల పరిధిలోని మీర్జాపూర్ ప్రాథమిక పాఠశాలలో బడిబాట కార్యక్రమంలో భాగంగా అమ్మ ఆదర్శపాఠశాల కమిటీ ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేశారు. ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధికి ఎంతో కృషిచేస్తూ మధ్యాహ్న భోజనం, ఉచిత పాఠ్యపుస్తకాలు, ఉచిత యూనిఫాంలు అందజేస్తుందన్నారు. అనంతరం కమిటీ ప్రతినిధులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎంతోపాటు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

మరికల్: మండలంలోని కన్మనూర్‌లో గురువారం బడిబాట కార్యక్రమంలో భాగంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులను పనులకు కాకుండా పాఠశాలకు పంపించాలని కోరారు. కార్యక్రమంలో అమ్మఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ శివమ్మ, భాగ్యలక్ష్మి, హెచ్ఎం నందన్‌రావు, నవీన్, శ్రీలత, వెంకట్‌రెడ్డి, కల్యాణి, వసంత, ప్రభావతి తదితరులు పాల్గొన్నారు.

దామరగిద్ద: ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాల్సిన బాధ్యత మనందిరిపై ఉందని కాంప్లెక్స్ హెచ్ఎం బాలాజీ అన్నారు. గురువారం మండలంలోని క్యాతన్‌పల్లిలో బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కృష్ణయ్య, పీఈటీ కతలప్ప తదితరులు పాల్గొన్నారు.

కృష్ణా: మండలంలోని గుడెబల్లూర్‌లో గురువారం బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం రాంరెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలు, వసతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బడిఈడు పిల్లలను బడిలో చేర్పించాలని, ఆవాస ప్రాంతాల్లో బాలకార్మికులుల లేకుండా చూడాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు తిమ్మప్ప, విద్యార్థులు పాల్గొన్నారు.



మరికల్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు



కోస్గిలో ..



దామరగిద్దలో..



గుడెబల్లూర్‌లో..

అన్ని సౌకర్యాలు కల్పిస్తాం



యూనిఫామ్స్‌ను అందిస్తున్న డీఆర్‌డీఓ రాజేశ్వరి

కృష్ణా: ప్రతి విద్యార్థికి ప్రభుత్వం నుంచి అన్ని సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని డీఆర్‌డీఓ రాజేశ్వరి అన్నారు. గురువారం మండల పరిధిలోని చేగుంట ప్రాథమికొన్నత పాఠశాల విద్యార్థులకు అవసరమయ్యే యూనిఫామ్స్‌ను ఆ పాఠశాల హెచ్ఎం నాగభూషణ్‌కు ఆమె అందించి మాట్లాడారు. ప్రధానంగా పాఠశాలల ప్రారంభం కంటే ముందే విద్యార్థులకు యూనిఫామ్స్ అందించడంతో వారికి ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో ఏపీఎం బస్వరాజ్, ఉపాధ్యాయులు సోమనాథ్‌రెడ్డి, శరణప్ప పాల్గొన్నారు.

పిడుగుపాటుకు ఆవు మృతి

దామరగిద్ద: పిడుగుపాటుకు పాడి ఆవు మృతిచెందిన సంఘటన గురువారం మండలంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. మండలంలోని మల్‌రెడ్డిపల్లి గ్రామానికి చెందిన బుగ్గప్ప పాడిఆవు తన పొలంగట్టులోని చెట్టుకింద కట్టి ఉంచాడు. కాగా గురువారం సాయంత్రం ఉరుములు మెరుపులతో కూడిన గాలివానకు పిడుగు పాటుకు గురై ఆవు అక్కడికక్కడే మృతి చెందింది. నిరుపేద రైతును ప్రభుత్వం ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని స్థానిక కాంగ్రెస్ నాయకులు శివకుమార్ కోరారు.

ధన్వాడ: మండలంలోని యంనోనిపల్లి గ్రామానికి చెందిన రైతు హన్మంతుకు చెందిన ఎద్దు గురువారం ఉదయం విద్యుదాఘాతానికై గురై మృతి చెందింది. ఎద్దు విలువ దాదాపు రూ.50 వేలు వరకు ఉంటుందన్నారు. ప్రభుత్వ పరంగా రైతును ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

ఉపాధిహామీ రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలి



కరపత్రాలను విడుదల చేస్తున్న నాయకులు

నారాయణపేట: హైదరాబాద్‌లో ఉపాధిహామీ రక్షణ కోసం జూన్ 10న జరిగే ఉపాధి హామీ రాష్ట్ర సదస్సును జయప్రదం చేద్దామని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి వెంకట్రాములు పిలుపునిచ్చారు. గురువారం జిల్లా కేంద్రంలో జరిగిన వ్యవసాయ కార్మిక సంఘం ముఖ్యకార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై సదస్సు కరపత్రాన్ని విడుదలచేసి మాట్లాడారు. హైదరాబాద్ సుందరయ్య కేంద్రంలో జరిగే సదస్సుకు రాష్ట్ర మంత్రి సీతక్క, వ్యవసాయ కార్మిక సంఘం అఖిల భారత కార్యదర్శి వెంకట్, రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు పాల్గొంటారని తెలిపారు. ఈ సదస్సుకు జిల్లాలోని ఉపాధి కూలీలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు గోపాల్, బాలప్ప, శివకుమార్, హన్మంతు, బీంపూర్, లాలప్ప, దేవప్ప, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

ఊట్కూరు: మండలంలోని మహిళా సమైక్య భవనంలో గురువారం ఎస్‌బీఐ బ్యాంక్‌వారి ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ మేరకు.. కౌన్సిలర్ షేక్ సుల్తానా వివిధ పథకాలపై అవగాహన కల్పించారు. సుకన్యసమృద్ధి యోజన, ఏపీవై, జేజేబీవై పథకాల గురించి వివరించారు. సైబర్‌నేరాలపై మోసపోవద్దని మహిళలకు సూచించారు. కార్యక్రమంలో ఏపీఎం నిర్మల, లక్ష్మి పాల్గొన్నారు.

‘ఉపాధి’ కూలి రూ.800 కు పెంచాలి

ఆత్మకూర్: మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామి పథకంలో పనిచేస్తున్న కార్మికులకు రోజుకు రూ.800 కూలి ఇవ్వాలని అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయకార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ప్రసాద్ అన్నారు. గురువారం ఆత్మకూర్‌లోని ఈజీఎస్ కార్యాలయం ఎదుట ఉపాధిహామీ కూలీలతో కలిసి నిరసన వ్యక్తం చేసి ఏపీఓ విజయభాస్కర్‌రెడ్డికి వినతిపత్రం అందించారు. గడిచిన పదేళ్లలో బీజేపీ ప్రభుత్వం ఉపాధిహామీ పథకానికి బడ్జెట్‌లో నిధుల కేటాయింపును కుదిస్తూ వస్తున్నారని, పథకాన్ని పూర్తిగా ఎత్తివేసేందుకు కార్యచరణ రూపొందిస్తున్నారని ఆరోపించారు. ప్రతి ఒక్కరికీ జాబ్ కార్డు ఇవ్వాలని, 200 రోజుల పని కల్పించాలని, పని ప్రదేశాల్లో టెంట్లు, తాగనీటి సౌకర్యం కల్పించాలని, రోజుకు రూ.800 కూలి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉపాధి పథకాన్ని కాపాడుకునేందుకు కూలీలంతా ఏకమవ్వాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ నాయకులు హన్మంతు, ఉపాధి కూలీలు ఉన్నారు.



ఏపీఓకు వినతిపత్రం ఇస్తున్న ఉపాధి కూలీలు

ఆలయంలో అమావాస్య ప్రత్యేక పూజలు



శనేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న భక్తులు

నారాయణపేట: జిల్లా కేంద్రంలోని యాద్గిర్ రోడ్ సమీపంలో అయ్యప్పస్వామి ఆలయంలో గురువారం అమావాస్యను పురస్కరించుకొని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం నిర్వహించారు. అంతకుముందు స్వామివారి మూలవిరాట్ విగ్రహానికి అర్చకులు పంచామృతాభిషేకం, పుష్పాభిషేకం, నైవేద్యం, మహామంగళహారతి తీర్థ ప్రసాద వితరణ చేశారు. భక్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

నేత్రపర్వంగా శనేశ్వరస్వామి జయంతి..

శనిశ్వర స్వామి భక్త బృందం ఆధ్వర్యంలో భారం బావి శనేశ్వరస్వామి ఆలయంలో స్వామివారి జయంతిని భక్తి శ్రద్ధలతో నేత్రపర్వంగా కొనసాగాయి. ఈ మేరకు.. స్వామివారికి వేద బ్రహ్మణ మంత్రోచ్ఛరణాలతో తైలాభిషేకం పుష్పాలంకరణ నల్లటి వస్త్రాలు సమర్పించారు. అనంతరం నైవేద్యం మహా మంగళహారతి తీర్థ ప్రసాదం, అన్నదానం చేశారు. కార్యక్రమంలో మహిళలు భక్తులు పరిసర ప్రాంత ప్రజలు పాల్గొన్నారు.

మక్తల్: అమావాస్య సందర్భంగా గురువారం పట్టణంలోని శ్రీ పడమటి ఆంజనేయస్వామి ఆలయం, మల్లికార్జునస్వామి, ఉమామహేశ్వరం ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఉమామహేశ్వర ఆలయంలో చింతకుంట లక్ష్మీనారాయణ భక్తులకు అన్నదానం నిర్వహించారు.



అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు



మక్తల్‌లో..

ఉచిత కంటివైద్య శిబిరం



కోస్గి: జిల్లా అంధత్వ నియంత్రణ సంస్థ, లయన్స్ క్లబ్ కోస్గి శాఖ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్యశిబిరం విజయవంతమైంది. స్థానిక ప్రభుత్వ ఆస్పత్రి ఆవరణలో గురువారం నిర్వహించిన ఈ శిబిరంలో నేత్ర వైద్యులు భాస్కర్‌గౌడ్ వందమందికి కంటిపరీక్షలు చేశారు. వీరిలో 35మందికి కంటిలో శుక్లాలు గుర్తించారు. కంటి శుక్లాలు ఉన్న వారికి పాలమూరు జిల్లా కేంద్రంలోని లయన్ రాంరెడ్డి కంటి ఆస్పత్రిలో ఉచితంగా ఆపరేషన్లు చేస్తామన్నారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు బెజ్జు వెంకట్రాములు, కో–శాధికారి కొటాల్ శంకర్, ప్రతినిధులు వెన్న శేఖర్, మహేందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నీట్‌లో విద్యార్థుల ప్రతిభ



నర్వ: విద్యార్థులు నీట్ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చడంతో నియోజకవర్గ కుర్వ సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గురువారం ఎల్లంపల్లి గ్రామానికి చెందిన కుర్వ గోవర్దన్ కూతురు తేజమయూరి 507మార్కులు, ఎక్లస్‌పూర్ గ్రామానికి చెందిన కుర్వ మల్లేష్ కుమార్తె అక్షయ 468 మార్కులు సాధించడంతో వారిని శాలువాతో సన్మానించి స్వీట్లు తినిపించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా నాయకులు నాగరాజు, రాజప్ప, మాజీ జెడ్పీటీసీ వెంకటయ్య, కుర్వ సత్యం, జనార్దన్, గజ్జలప్ప తదితరులు పాల్గొన్నారు.

నర్వలో..

మండల కేంద్రానికి చెందిన కే. ప్రణీత నీట్ పరీక్షలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చింది. వనపర్తి ఎస్పీ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న అశోక్‌కుమార్ అనే నర్వకు చెందిన ఇతడి కుమార్తె ప్రణీత నీట్ పరీక్షలో 515మార్కులు సాధించి ఆల్ ఇండియా ర్యాంక్ 1,87,645 సాధించింది. నీట్‌లో ర్యాంక్ సాధించిన విద్యార్థినిని గ్రామస్తులు అభినందించారు.



విద్యార్థిని ప్రణీత

పంట మారుద్దాం.. దిగుబడి పెంచుదాం



మాగనూర్ శివారులో ఆరుతడి పంటలను పరిశీలిస్తున్న ఇన్‌చార్జి ఏఓ (ఫైల్)

- పంట మార్పిడిపై రైతులు దృష్టిసారించాలి
- భూమిలో నీరు నిలిచి శక్తి పెరిగి భూసారం వృద్ధి చెందుతుంది
- వ్యవసాయ అధికారుల సలహాలు పాటించాలి

మాగనూర్: పంట మార్పిడి చేసుకుంటే రైతులు అధిక లాభాలు పొందవచ్చని వ్యవసాయాధికారులు సూచిస్తున్నారు. ఏళ్లుగా ఒకే పంటను సాగు చేస్తే భూమి నిస్సారంగా మారి చీడపీడల వ్యాప్తి పెరుగుతుందని ఇన్‌చార్జి మండల వ్యవసాయాధికారి సుదర్శన్‌గౌడ్ పేర్కొన్నారు. త్వరలో వానాకాలం సీజన్ ప్రారంభం కానుంది. ఈ సందర్భంగా ఆయన రైతులకు పలు సలహాలు, సూచనలు అందించారు.

పంటల మార్పిడితో ప్రయోజనలు ..

❒ భూమిలో నీరు నిలిచే శక్తి పెరిగి భూసారం వృద్ధి చెందుతుంది.
❒ చీడపీడలు, తెగుళ్ల వ్యాప్తి తగ్గి, నేల భౌతికస్థితి మెరుగుపడుతుంది.
❒ తక్కువ పురుగు మందుల వినియోగం
❒ బీజాలు, వాటి అవశేషాలు, వానపాముల అభివృద్ధి ఉంటుంది.
❒ పంట దిగుబడిలో నాణ్యత పెరిగి మద్దతు ధర పొందే వీలుంటుంది.

రైతులు పాటించాల్సినవి..

❒ తేలికపాటి నేలలు, ఎర్ర, ఇసుక నేలల్లో మిశ్రమ పంటలు సాగు చేసుకోవాలి.
❒ వర్షాలు ఎక్కువ కురిసే ప్రాంతాల్లో కంది, నువ్వులు, వేరుశనగ సాగు చేసుకోవాలి.
❒ పంట మార్పిడిచేసే ఏడాదిలో బంకమన్ను శాతం ఎక్కువ ఉండే ఎర్ర, నల్లరేగడి నేలలు, పల్లపు ప్రాంతాల్లో రెండు పంటలు పండించాలి.

ఏ పంట తర్వాత ఏ పంట వేయాలంటే..

❒ యాసంగిలో వేరుశనగ సాగు తర్వాత వానాకాలంలో మొక్కజొన్న పంట ఏసుకుంటే పైరుకు కొంత నత్రజని లభిస్తుంది. దీంతో రసాయన ఎరువుల వినియోగం తగ్గించవచ్చు.
❒ కంది, శనగ పంటలను వరుసగా వేసే కాయ తొలుచు పురుగు తాకిడి అధికంగా ఉంటుంది. అందుకే ఈ పురుగులు తక్కు ఆశించే జొన్న, సోయాచిక్కుడు, నువ్వులు, మినుము, ఉలువ, మెట్ట వరితో పంట మార్పిడి చేసుకుంటే వేరుశనగకు సులిపురుగుల బెడద తగ్గుతుంది. పొద్దు తిరుగుడు అనంతరం కొర్ర, జొన్న , సజ్జ వంటి చిరుధాన్యాలను లేదా కంది, శనగ, మినుము వంటి అపరాల పంటలను లేదా వేరుశనగతో మార్పిడి చేసుకోవచ్చు.

పంట మార్పిడిలో పాటించాల్సి మెలకువలు..

❒ పంట మార్పిడిలో నేల ఉపరితలాన్ని పూర్తిగా కప్పే పంటల్ని ఎంపిక చేసుకోవాలి, శనగ, పెసర, మినుము పంటలు నేలను కప్పి ఉంచుతాయి. దీంతో కలుపు మొక్కలను నివారించొచ్చు.
❒ వరి తర్వాత మినుము, పెసర, వేరుశనగ, చెరుకు వేయడంతో సుడిదోమ, తుంగ్రో వైరస్ నివారించవచ్చు.
❒ పత్తి సాగుచేసిన నేలలో మినుము, పెసర సాగుచేస్తే తెల్ల దోమ ఉధృతి తగ్గుతుంది.
❒ వేరుశనగ తర్వాత జొన్న, మొక్కజొన్న, సజ్జ, పొద్దు తిరుగుడు వంటి ఆరుతడి పంటల సాగు చేయాలి. దీంతో వేరుశనగ పంటను ఆశించే ఆకు ముడత ఉధృత్తిని తగ్గించవచ్చు.

జాగ్రత్తలు తప్పనిసరి..



పోషకాలను ఎక్కువగా గ్రహించే నువ్వులు, పొద్దు తిరుగుడు, మొక్కజొన్న పంటలకు బదులుగా భూమికి సమకూర్చే అపరాల పంటలతో పంట మార్పిడి చేసుకుంటే ఫలితం ఉంటుంది. నల్లరేగడి నేలల్లో సోయ చిక్కుడు వేసుకుంటే పంట కోత సమయానికి ఆకులు పూర్తిగా రాలుతాయి. తద్వారా ఎకరాకు ఒకటి నుంచి రెండు టన్నుల సేంద్రియ పదార్థం లభిస్తుంది.

– సుదర్శన్‌గౌడ్, ఇన్‌చార్జి, ఏపీఓ మాగనూర్

ఆస్పత్రికి మంచం వితరణ

ఆత్మకూర్: తిప్పుడంపల్లి ప్రభుత్వ పీహెచ్‌సీ ఆస్పత్రిలో రోగుల సౌకర్యార్థం రేచింతల మాజీ సర్పంచ్ దివంగత మురళీధర్‌రావు స్మారకార్థం రూ.28వేలు విలువ చేసే మంచాన్ని అందజేసినట్లు లక్ష్మణ్‌రావు తెలిపారు. గురువారం వైద్యాధికారి డాక్టర్ శరత్‌కుమార్ మాట్లాడుతూ రోగుల సౌకర్యార్థం దాతలు ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా లక్ష్మణ్‌రావును వైద్య సిబ్బందిని అభినందించారు. కార్యక్రమంలో వైద్యసిబ్బంది సురేష్‌కుమార్, సురేందర్‌గౌడ్, రామకృష్ణ, సురేష్, రేచింతల గ్రామస్తులు ఉన్నారు.

